నవరత్నాలతో నవశకం

•ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ •టెక్కలిలో గడప గడపకూ మన ప్రభుత్వం



పెద్దచేరివీధిలో ఎంబ్రాయిడింగ్ మెషిన్‌తో జై జగన్, జై శ్రీనివాస్ అంటూ రాసిన వస్త్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన నవరత్నాలు పథకాలతో రాష్ట్రంలో నవశకం వచ్చిందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం-4 పరిధి పెద్దచేరీవీధి, చిన్నచేరీవీధి ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి మూడున్నరేళ్లలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ జి.సుజాత, వైస్ సర్పంచ్ జి.విశ్వశాంతిరెడ్డి, ఎంపీటీసీ పి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపక సిబ్బంది

టెక్కలి: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు క్యాంపస్ డ్రైవ్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన మోల్డ్ టెక్ టెక్నాలజీ లిమిటెడ్ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్‌లు డి.విష్ణుమూర్తి, ప్లేస్‌మెంట్ అధికారి సంతోష్‌కుమార్ తెలియజేశారు. విద్యార్థులను అభినందించారు.

వైకుంఠ ఏకాదశి పూజలు రేపు

మందస: పట్టణంలోని శ్రీవాసుదేవ పెరుమాళ్‌స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలను సోమవారం నిర్వహించనున్నారు. ప్రధాన అర్చకులు, వేదపండితులు గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి ఉత్తరద్వార దర్శనాన్ని భక్తులకు కల్పిస్తారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆండాళ్ల గోష్ఠి ఉంటుందని, ఉదయం 4.30 గంటల నుంచే వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నామని శనివారం ఒక ప్రకటనలో నిర్వాహకులు వెల్లడించారు.

11 నుంచి సంక్రాంతి క్రీడా సంబరాలు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన, చింతాడ రవికుమార్

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని రావికంటిపేటలో ఈ నెల 11 నుంచి 13 వరకు 'జగనన్న సంక్రాంతి సంబరాలు' పేరిట ఉత్తరాంధ్ర స్థాయిలో వాలీబాల్ పోటీలు, జిల్లాస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని చెప్పారు. వాలీబాల్, కబడ్డీ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన ఇరు జట్లకు చెరో రూ.50 వేల చొప్పున, రెండో స్థానానికి రూ.30వేలు, మూడు, నాలుగో స్థానంలో నిలిచిన జట్లకు రూ.20 వేలు చొప్పున నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేయనున్నట్టు రవికుమార్ వివరించారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. క్రీడలతోపాటు మహిళలకు ముగ్గులు పోటీలు, విద్యార్థులకు జగనన్న నవరత్నాల పథకాలకు సంబంధించి విశ్లేషణాత్మక పోస్టర్స్ తయారీ పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు చిగురుపల్లి రవికుమార్, బత్తుల లక్ష్మణరావు,, కెప్టెన్ పైడి రామారావు, అన్నెపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మనసున్న మంత్రి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తికి ఆర్థిక సాయం అందజేసి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పెద్ద మనస్సు చాటుకున్నారు. మండలంలోని మోట్టూరు పంచాయతీ పరిధి ఒంకులూరు గ్రామానికి చెందిన గుంటు జగన్నాథం అనారోగ్యంతో బాధపడుతుండడంతో రెండు రోజుల క్రితం పరామర్శించారు. దీంతో ఆయన వైద్యం ఖర్చుల నిమిత్తం రూ.50 వేల ఆర్థిక సాయాన్ని మంత్రి సతీమణి సీదిరి శ్రీదేవి చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జోగి అప్పారావు, సందుపల్లి మోహన్, తిర్రి రాజారావు, సచివాలయ కన్వీనర్ గుంటు చక్రి, గుంటు వెంకి తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న మంత్రి సతీమణి సీదిరి శ్రీదేవి

సీఎంఆర్‌ఎఫ్ అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: నందిగాం మండలం కాపుతెంబూరు గ్రామానికి చెందిన బేరి హేమసుందర్ కుటుంబానికి మంజూరైన రూ.60 వేల సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శనివారం అందజేశారు. టెక్కలిలోని తన కార్యాలయంలో బాధిత కుటుంబానికి చెక్కు అందించారు. కార్యక్రమంలో కాపుతెంబూరు సర్పంచ్ పి.మోహన్‌రావు, నాయకులు యర్ర చక్రవర్తి, జె.జయరాం, టి.బలరాం, కె.నారాయణమూర్తి, ఆర్.ఢిల్లేశ్వరరావు, డి.శాంతారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల్లో చైతన్యం రావాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలాన


కవిటి: మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలాన

ఇచ్ఛాపురం రూరల్: ఆహారపు అలవాట్లు, జీవన శైలిపై ప్రజల్లో చైతన్యం రావాలని, అప్పుడే ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జునైద్ అహ్మద్ మౌలాన అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జెమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఈదుపురంలో శనివారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు, వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్ఛాపురం మండలం, మున్సిపాలిటీ ప్రాంతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నందున ఈ ప్రాంతంలో రోగులకు అవసరమైన డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కె.విద్యాసాగర్ మాట్లాడుతూ మూత్రపిండాల వ్యాధి రాకుండా ముందస్తుగా మనం జాగ్రత్తలు పాటిస్తే మేలు జరుగుతుందన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా డయాలసిస్ సేవలతో పాటు మందులు అందజేస్తోందని తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు, జూనియర్ సివిల్ జడ్జి పి.రవిశంకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రాము, తహసీల్దార్ ఎం.లావణ్య, ఎంపీడీవో కె.రామారావు, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ నర్తు ప్రేమ్‌కుమార్, బార్ అసోసియేట్ అధ్యక్షుడు గిన్ని సీతయ్య, వైస్ ఎంపీపీ దువ్వ వివేకానందరెడ్డి, ఎంపీటీసీ నర్తు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన అవసరం

కవిటి: కిడ్నీ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలాన అన్నారు. మండలంలోని బొరివంక పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీవ్యాధి పరీక్షల శిబిరం, న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. నియోజకవర్గానికి కొత్తగా 88 డయాలసిస్ పరికరాలకు అదనంగా ఆరు పీహెచ్‌సీలకు 36 డయాలసిస్ మెషీన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని డీఎంహెచ్‌వో డాక్టర్ మీనాక్షి తెలిపారు. దీంతో పాటు ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లోని అన్ని పీహెచ్‌సీల్లో ప్రాథమిక కిడ్నీ పరీక్షలు, బాధితులకు నెఫ్రాలజీ వైద్యులు రాసిన అత్యవసర మందులను ఉచితంగా అందించేందుకు గత రెండు నెలలుగా సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రిమ్స్ నెఫ్రాలజీ విభాగం నిపుణులు డాక్టర్ కొర్ల విద్యాసాగర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ సన్యాసినాయుడు, సీనియర్ సివిల్ జడ్జి పి.రవిశంకర్, జూనియర్ సివిల్ జడ్జి కె.రాము, సర్పంచ్ బెందాళం శ్రీరాంప్రసాద్, ఎంపీడీవో సూర్యనారాయణ, డీటీ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.







రోడ్డు విస్తరణకు సహకరించండి

- మున్సిపల్ సమావేశంలో చైర్మన్ గిరిబాబు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో కేటీరోడ్డు విస్తరణ జరిగి సుందరంగా మారిందని, ఇదే స్ఫూర్తితో పలాసలో సైతం విస్తరణ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నామని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు తెలియజేశారు. స్థానిక మున్సిపల్ సర్వసభ్య సమావేశ మందిరంలో సాధారణ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరాచౌక్ నుంచి మొగిలిపాడు వరకు ఉన్నటువంటి రోడ్డును విస్తరిస్తే ట్రాఫిక్ తిప్పలు తప్పుతాయన్నారు. అనంతరం కౌన్సలర్లు మాట్లాడుతూ ఆయా వార్డులకు సంబంధించిన సమస్యలు వెల్లడించారు. సమావేశంలో వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర కృష్ణారావు, ప్రభుత్వ విప్ శంకర్ పండా, కౌన్సిలర్లు శంకర్ పండా, దువ్వాడ శ్రీకాంత్, బెల్లాల శ్రీనివాసరావు, ఉరిటి సూర్యనారాయణ, జోగ త్రివేణి, కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ గిరిబాబు







గడప గడపలో సంతోషాలు


ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్ తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- ఎర్రముక్కాంలో గడప గడపకూ మన ప్రభుత్వం

సోంపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని సిరిమామిడి పంచాయతీ ఎర్రముక్కాం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సోంపేట, కంచిలి ఎంపీపీలు నిమ్మన దాస్, పైల దేవదాస్‌రెడ్డి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, సర్పంచ్ బైపల్లి ఈశ్వరి, ఎంపీటీసీ పి.సరోజిని, పార్టీ నాయకులు బట్టి మాధవరావు, బి.కామేశ్వరరావు, బి.పాపారావు, పి.సూర్యనారాయణ, ఉగ్రసేన్, రెయ్యి పాపారావు, కూర్మారావు పాల్గొన్నారు.

ల్యాబ్‌లతో విద్యార్థులకు ప్రయోజనం


ల్యాబ్‌ను పరిశీలిస్తున్న పిరియా సాయిరాజ్

ఇచ్ఛాపురం: పాఠశాలల్లో ప్రాక్టికల్ ల్యాబ్‌లతో విద్యార్థులకు ప్రయోజనం ఉంటుందని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో స్టెబ్ ల్యాబ్ తరగతి గదులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ ద్వారా విద్యార్థులు ఒక విషయంపై పూర్తిగా పట్టు సాధించగలరని పేర్కొన్నారు. కార్యక్రమంలో మన్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావు, వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, పాఠశాల ప్రిన్సిపల్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





ప్రగతి పథంలో నడిపిస్తాం

- ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ


మాట్లాడుతున్న ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ

టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జెడ్పీటీసీ దువ్వాడ వాణితో పాటు ప్రజాప్రతినిధుల సహకారంతో మండలాన్ని మరింతగా ప్రగతి పథంలో నడిపిస్తామని మండల పరిషత్ అధ్యక్షురాలు ఆట్ల సరోజనమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా మండలం పరిధిలోని ప్రతీ గ్రామంలో శాశ్వత ప్రభుత్వ భవనాలతో పాటు ప్రజలకు అవసరమైన రోడ్లు, మురుగు కాలువలు, మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వీటితో పాటు మండలానికి కొత్తగా 302 వివిధ రకాల పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. సమావేశంలో ఆమెతో పాటు వైస్ ఎంపీపీ మన్నేల కిషోర్ ఉన్నారు.

ఆర్‌బీకేల్లో కియోస్కోల పరిశీలన


పెద్దబమ్మిడిలోని కియోస్కోను పరిశీలిస్తున్న ఏడీ రవిప్రకాష్

కోటబొమ్మాళి: మండలంలోని పెద్దబమ్మిడి, హరిశ్చంద్రపురం రైతు భరోసా కేంద్రాల్లో కియోస్కోలను టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ రవిప్రకాష్, క్వాలిటీ కంట్రోల్ అధికారి మురళీధరరావు శనివారం పరిశీలించారు. రైతుల రబీ పంటల వివరాలను సకాలంలో నమోదు చేయాలని సచివాలయ అగ్రికల్చరల్ అసిస్టెంట్లకు సూచించారు. వారితో పాటు ఏవో ఎస్.గోవిందరావు ఉన్నారు.





ధాన్యం కొనుగోళ్లపై విచారణ


విచారణలో పాల్గొన్న పలాస ఆర్డీవో తమరాల సీతారామమూర్తి

కంచిలి: మండలంలో ఖరీఫ్ కాలంలో రైతులు పండించిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు పలాస ఆర్డీవో తమరాల సీతారామమూర్తి శనివారం విచారణ జరిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా సకాలంలో కొనుగోలు చేయకపోవడం వలన దళారులు రైతుల నుంచి 80 కిలోల బస్తాను రూ.1400 లకు కొనుగోలు చేస్తున్నారని ఎంపీపీ తెలియజేశారు. మిల్లుల వద్ద ధాన్యం సకాలంలో దించకపోవడం వలన రైతుల ధాన్యం రవాణా ఖర్చులు మూడు రెట్లు పెరిగాయన్నారు. ఈ పరిస్థితిపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

సమావేశంలో తహసీల్దార్ ఎస్.హైమావతి, ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ, పీఏసీఎస్ సీఈవో బి.రామారావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, గోకర్ణపురం సర్పంచ్ యారడి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



2023 సంవత్సరంలో విద్యా, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ, అసంఘటిత రంగాల్లో ఉన్న ప్రజలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. యువత ఉద్యోగ సాధనలో రాణించాలి. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి భాగస్వాములుగా స్వయం సమృద్ధి సాధించాలి.

– పిరియా విజయ, జెడ్పీ చైర్‌పర్సన్

సంతోషంగా ఉండాలి



ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. రానున్న 2023 సంవత్సరంలో నియోజకవర్గంలో ప్రతీ కుటుంబంలో సుఖ సంతోషాలు కలగాలి. ప్రజలంతా ఆనందంతో విజయాలను సాధిస్తూ ఆరోగ్యంగా ఉండాలి. నాకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చేవారు పూల బొకేలకు బదులు పుస్తకాలు, పెన్నులు తీసుకొని రాగలరు.

– దువ్వాడ శ్రీనివాస్, ఎమ్మెల్సీ

నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరూ సుఖ, సంతోషాలతో ఉండాలి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి. కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

– పిరియా సాయిరాజ్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త

మైక్రోస్కోప్ వితరణ



మైక్రోస్కోప్ అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల ఉన్నత పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సైన్సు పరికరాలు శనివారం అందజేశారు. మాజీ ఎంపీ, లయన్స్ పీడీజీ డాక్టర్ కణితి విశ్వనాథం చేతులమీదుగా రూ.9,100 విలువైన మైక్రోస్కోప్ అందించారు. కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు ఎన్.అప్పారావు, కార్యదర్శి తమ్మినాన మాధవరావు, ఎల్.కొండలరావు, డాక్టర్ కుమార్ నాయక్, పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పైల స్వప్నకుమారి, నంబాళ్ల కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు జెర్సీలు అందజేత



జెర్సీలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ముచ్చింద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎంఈవో కురమాన అప్పారావు కొత్త జెర్సీలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యావనరుల కేంద్రంలో జెర్సీలను ఆవిష్కరించారు. వారానికి నాలుగు రోజుల పాటు ఏకరూప దుస్తులు వేసుకునే విద్యార్థుల్లో రంగుల జెర్సీలు ఐక్యమత్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కొత్తపల్లి సుహాశ్‌చంద్, ఎస్.మల్లేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: స్థానిక బాలుర హైస్కూల్లో 1995 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న 10 మంది పూర్వ విద్యార్థులు కలిసి రూ.8500 లు శివరాంపురం గ్రామానికి చెందిన గొరకల ఉత్తరమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం అందజేశారు. ఒడిశాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉత్తరమ్మ నడుము విరిగిపోవడంతో ఆమె మంచం పట్టింది. విషయం తెలుసుకొని సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎస్.రాజశేఖర్, కె.ప్రతాప్, ఎం.వెంకటేశ్వరరావు, బి.భీమశంకర్ పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

సోంపేట: పట్టణంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ నగిరి ప్రభావతి నూతన వస్త్రాలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ పాలకవర్గం పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటుందన్నారు. ఉప సర్పంచ్ వెంకటరమణ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

ఇచ్ఛాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.



కంచిలి: కత్తివరం పాఠశాలలో ముందస్తు వేడుకలు...



వజ్రపుకొత్తూరు రూరల్: వినూత్నంగా కొత్త సంవత్సరానికి స్వాగతం చెపుతున్న విద్యార్థులు



టెక్కలి: అమ్మకానికి సిద్ధం చేసిన వివిధ రకాల పూల బొకేలు

కొంగొత్త ఆశలతో...!

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో శనివారం నూతన సంవత్సర సందడి నెలకొంది. స్కూళ్లలో ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు రంగవల్లులతో ఆకట్టుకున్నారు. బేకరీల్లో వివిధ ఆకృతుల్లో కేకులు ప్రజలను ఆకర్షించాయి. రానున్న కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరికీ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: లింగాలవలస జెడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



కాశీబుగ్గ: కేటీరోడ్డులో అమ్మకానికి ఉంచిన కేకులు



సోంపేట: 2023 సంవత్సరం ఆకృతిగా ఏర్పడ్డ గొల్లగండి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు

ట్యాబ్‌లతో సాంకేతిక విద్యకు బాటలు

– విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

సంతబొమ్మాళి:

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్‌లతో సాంకేతిక విద్యకు బాటలు పడతాయని నౌపడ సర్పంచ్ పి.బృందాదేవి అన్నారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పి.రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ ఎల్.దమయంతి, బి.సుధాకర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు అన్నారు. మండలంలోని కురుడు హైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపీటీసీ చుక్క లోకనాథం, వార్డు సభ్యుడు రొక్కం ఆదిబాబు పాల్గొన్నారు. అలాగే కోటబొమ్మాళి బాలికల హైస్కూల్లో విద్యార్థులకు ఉప సర్పంచ్ అనపాన బాలకృష్ణ ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వం బైజూస్ కంటెంట్‌తో అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణాపురం సర్పంచ్ చింత పద్మావతి అన్నారు. స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చింత హేమారావు, హెచ్‌ఎం పి.రమేష్, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు లఖినాన కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కవిటి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేయడం శుభపరిణామమని సర్పంచ్ బ్రి ప్రకాష్, ఎంపీటీసీ పిరియా కృష్ణారావులు అన్నారు. మండలంలోని బి.గొనపపుట్టుగ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

ఇచ్ఛాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందజేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పిలక ఈశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకుడు పిలక విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. మండలంలోని హరిపురం, బిర్లంగి, మండపల్లి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ పిట్ట శశిరేఖ, సల్ల విజయలక్ష్మి, కారంగి మోహనరావు, దుక్క లోకేశ్వరరావు, దక్కత నూకయ్యరెడ్డి, లోపింటి దీనబంధు, పిట్ట మామయ్య, తిప్పన కృష్ణారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, రంగాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కవిటి: బి.గొనపపుట్టుగలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లతో విద్యార్థులు



కోటబొమ్మాళి: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వెంకటరావు తదితరులు



సంతబొమ్మాళి: విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: హరిపురంలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పుష్ప



ఇచ్ఛాపురం: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఉత్సాహంగా 2.5కే రన్



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కవిటి: ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు నుంచి వివిధ జిల్లాలకు చెందిన అథ్లెట్లు శనివారం కవిటిలో నిర్వహించిన 2.5 కే రన్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కవిటికి చెందిన వస్త్ర దుకాణం తిరుపూర్ గార్మెంట్స్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 138 మంది అథ్లెట్లు తమ శక్తిసామర్థ్యాలు ప్రదర్శించారు. పోటీల్లో కర్నూల్, తుని, నెల్లూరు, అనకాపల్లి, భువనేశ్వర్, చత్రపూర్, విజయనగరం, శ్రీకాకుళం తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతి విజయనగరానికి చెందిన మల్లా హరీష్, ద్వితీయ బహుమతిని శ్రీకాకుళం జిల్లా తిలారుకు చెందిన పల్లా సంతోష్‌లు గెలిపొందారు. మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఎం.మహేష్(కొర్లాం), ఎస్.సంతోష్(అనకాపల్లి), ఎస్.శివ(కర్నూల్) సాధించారు. వీరికి బహుమతులను ఎమ్మెల్యే బెందాళం అశోక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, కవిటి–1 ఎంపీటీసీ పి.నీలాచలం, కో–ఆప్షన్ సభ్యుడు పి.శేఖర్, మాజీ సర్పంచ్ ఆరంగి మధుబాబు, వైఎస్సార్‌సీపీ స్టేట్ లీగల్ సెల్ సెక్రటరీ పులకల శ్రీరాములు, నిర్వాహకుడు పాతిన ఉమాశంకర్‌లు అందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

మందస: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో 2023వ సంవత్సరం క్యాలెండర్‌ను స్థానిక అపోటా భవనంలో శనివారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌తో పాటు డైరీ, స్టిక్కర్లు, ప్యాకెట్ క్యాలెండర్లు, ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్లు, అధ్యాపక దర్శిని అధ్యక్షుడు పిన్నింటి కొండల అధ్యక్షతన ఆవిష్కరించారు.

కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు, కో–కన్వీనర్ గున్న రమేష్, గౌరవాధ్యక్షుడు జయరాంమాలి తదితరులు పాల్గొన్నారు.

సోంపేట: మండలంలో శ్రీశయన చైతన్య దీపిక క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ శనివారం ఆవిష్కరించారు. శ్రీశయన చైతన్య దీపిక ద్వారా అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దేవాడ మోహనరావు, కార్యదర్శి దుద్ది వీర్రాజు, ముఖ్య సలహాదారులు టి.వెంకటేశం, మాజీ ఎంపీపీ మంగి గణపతి తదితరులు పాల్గొన్నారు.

ధర్మారావు మృతి తీరనిలోటు

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతాడ ధర్మారావు మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శనివారం ధర్మారావు అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి పార్టీ తరుపున అండగా ఉంటామని తెలియజేశారు. ఆయనతో పాటు సర్పంచ్‌లు గురువెల్లి కేశవరావు, కాల్ల సంజీవరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సత్తాచాటిన క్రీడాకారులు

టెక్కలి రూరల్: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో టెక్కలి క్రీడాకారులు సత్తా చాటినట్లు కోచ్ నర్సిపురం శేఖర్ తెలిపారు. డిసెంబర్ 28, 29, 30వ తేదీల్లో నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో జరిగిన 66వ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో అండర్ 14 బాలికలు 35 కేజీల విభాగంలో తాస్వి కృష్ణస్వామి బంగారు పథకం సాధించగా, అండర్ 17 విభాగంలో జాశ్విక(46 కేజీలు), నంబాల సంజన (64 కేజీలు) విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు. అదేవిధంగా సీపాన అభిషేక్ (35 కేజీలు), నౌపడ గణేష్ (63 కేజీలు) విభాగాల్లో బంగారు పథకం సాధించి జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌కు అర్హత సాధించినట్లు కోచ్ తెలిపారు. క్రీడాకారులను డీఎస్‌డీవో మాధురి, బి.నారాయణరావు, కోచ్ పి.జగదీష్ తదితరులు అభినందించారు.



గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

జగనన్న కాలనీల పరిశీలన



చీపుర్లపాడులో సూచనలిస్తున్న ఎంపీడీవో పణీంద్రకుమార్

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు, కన్నేవలస గ్రామాల్లో జగనన్న కాలనీలను శనివారం హౌసింగ్‌డే సందర్భంగా ఎంపీడీవో కె.పణీంద్రకుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పాపినాయుడు, మండల ఇంజినీర్ కావ్యశ్రీ, సర్పంచ్ నేతింటి అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

జానకి పండాకు పురస్కారం



జానకి పండాను సత్కరిస్తున్న నిర్వాహకులు

కంచిలి: మండలంలోని ముండ్ల గ్రామానికి చెందిన కళాకారిణి జానకి పండాకు విశాఖపట్నంకు చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ వారు అవార్డును ప్రదానం చేశారు. విశాఖపట్నంలో డిసెంబర్ 30వ తేదీన నందమూరి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా విశాఖ పౌర గ్రంథాలయం ఆవరణలో కళాకారులతో సాంస్కృతిక ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఇందులో జానకి పండా ఒడియా నాటకాన్ని ప్రదర్శించి, తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. దీంతో ఆమెకు అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు దుగ్గివలస దివాకర్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ వైస్ చైర్మన్ కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గోవిందపురం విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వజ్రపుకొత్తూరు: మండలంలోని గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. ట్రిపుల్ జంప్‌లో చింత హరిత, హేమర్ త్రోలో తామాడ లిఖిత, డిస్కస్ త్రోలో దట్టి రేష్మా, రోప్ స్కిప్పింగ్‌లో బోరుభద్ర పల్లవి, బదకల జస్వంత్‌లు భీమవరంలో జరగనున్న రాష్ట్రస్థాయి గేమ్స్‌కు సిద్ధమయ్యారు. అలాగే నెట్‌బాల్ పోటీల్లో గిన్ని లింగప్రధాన్ జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. దీంతో వారిని ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.